


అమల మేడమీద గదిలో కూర్చుని కిటికీలోంచి చూస్తోంది. వాన కొద్దిగా తగ్గింది కాని ఆకాశంలో దట్టంగా మబ్బులు కమ్ముకునే ఉన్నాయి. సన్నగా జల్లు పడుతోంది. రెండంతస్తుల పెద్ద మేడ పక్కగా కొన్ని గుడిసెలున్నాయి.

ఆ జల్లుకు తడుస్తూ 'జామకాయలు' అని అరుస్తూ అమ్ముతున్నాడెవరో. ఈదురుగాలి. చలి ఎముకలని కొరుకుతోంది. అతని బట్టలు తడిసి ముద్దరై ఉన్నాయి. అయినా పాపం! అమ్మక తప్పదు. పూట గడవనివాళ్లు ఏం చేస్తారు. కాలు చెయ్యి కదిలిస్తేనే కడుపు నిండుతుంది.

'అమ్మా జాంకాయ నాక్కావాలి' అంటూ గుడిసెలోంచి ఒక ఏడెనిమిదేళ్ల పిల్ల పరుగెత్తుకొచ్చి 'ఓ అబ్బి జాంకాయలూ' అని పిలిచింది. అబ్బి వెనక్కి అడుగేశాడు.

లోపల్నుంచి తల్లి విసురుగా ఇవతలకు వచ్చింది 'ఒద్దు బాబూ ఎల్లు' అంది.

పిల్ల మారాం చేస్తోంది. తల్లి రెండు పైసలు పిల్ల చేతిలో పెట్టి 'బిళ్ల కొనుక్కో' అంది. పిల్ల హఠం వేసింది. దాంతో ఒక్కరేగి నాలుగు బాదింది. మింగ మెతుకులేదు జాంకాయంట జాంకాయ. ఏడనించి తేనూ పదిపైసలు' అంటూ పిల్లని గుడిసెలోకి ఈడ్చుకెళ్లి పోయింది.

అమల శ్రద్ధగా చూసింది. మాటలు కూడా ఆమెకు స్పష్టంగానే వినబడ్డాయి. ఆమె మెల్లగా నిస్పృహగా తనలో తాను నవ్వుకుంది.

'ఏమమ్మా అమలాదేవి కలలు కంటున్నారా మేలుకునే' సుస్మితంగా నవ్వుతూ వచ్చి కూర్చుంది చిన్నవదిన వకుళ.

'లేదు' అమల ముక్తసరిగా సమాధానం చెప్పింది.

'అవునూ! మీ అన్నయ్య చెప్పారు. 'ఉద్యోగం చేస్తావటగా'

'అవునొదినా—చెయ్యాలనే అనుకుంటున్నాను. చదువుకున్నానుగదా! దాన్ని వృథా చేయటం ఎందుకు' అంది అమల.

'బాగుందమ్మా ఆడబిడ్డా! నీ వరుస' ప్రతిమాట హాస్య ధోరణిలోకి దింపటం వకుళకు అలవాటు 'దేన్ని వృథా చేస్తున్నాననుకుంటున్నావు. చదువునా ఏమిటి. విద్య నిగూఢ గుప్తమగు విత్తమన్నాడు సుభాషితకారుడు. అది వృథా అవ్వటం ఎక్కడన్నా ఉంటుందా. చదువు ఉద్యోగం చెయ్యకపోతే వృథా అయిపోతే మామాటేమిటి'

వదినతో వాదానికి దిగటం ఒక్కొక్కప్పుడు అమలకు సరదాగానే ఉంటుంది. కాని ప్రస్తుత పరిస్థితిలో అందుకామె సుముఖురాలు కాలేక పోయింది. అందుకు కారణం లేకపోలేదు. పెద్దవదిన సీమంతిని గంభీరురాలు. పెద్దరికంగల ఉత్తమగృహిణి. అన్నయ్యలిద్దరూ అంత వాక్చమత్కారం కలవారు కారు. అందుకే మాటలతో సాధించే పని ఏమైనా ఆ ఇంట్లో ఉందీ అంటే అది వకుళవంతే అవుతుంది.

వదినలిద్దరూ చదువుకున్నవారే. అన్నయ్యలకు తగినవారే కూడా—వాళ్ల దాంపత్యాలు చూస్తుంటే అమల మనస్సు తియ్యని ఆలోచనలలో తేలిపోతుంది.

'ఎమ్. ఎ. చదివాను ఎన్నాళ్లని ఇంట్లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చోను ఉన్నవాళ్లో ఉద్యోగమేగదా! కాలేజీకి

అప్లికేషన్ పడేస్తాను' పొదున్న అమల చెప్పింది చిన్నన్నయ్యకి.

మాటమాత్రం చెప్పకపోతే మా పెద్దరికాన్ని తోసివేశావు అంటారు. మాట చెప్తే పని సాగనివ్వరు. ఇది లోగడ అమలకున్న అనుభవమే. చెప్పకుండా అప్లై చేద్దామని ఎన్నోసార్లు అనుకుంది కాని తీరా సమయానికి చెప్పకుండా ఉండలేకపోయింది.

చిన్నన్న శ్రీహరి చెల్లెలి కళ్ళల్లోకి చూశాడు ఆప్యాయంగా. అమల ముఖంతిప్పుకుంది అతని కళ్ళలోకి చూడలేక.

'ఉద్యోగం ఖాళీ ఉందట అన్నయ్యా' గోముగా అమల ఎప్పుడూ అడిగే అభ్యర్థన అది: 'పిచ్చితల్లీ నీ కెందుకమ్మా కష్టం: హాయిగా ఇంట్లో కూచోలేక' తల నిమురుతూ అన్న ఇచ్చే మామూలు సమాధానం ఇది.

కాని ఈ రోజు అమల 'అప్లికేషన్ పడేస్తాను' అని తన నిశ్చయాన్ని చెప్పింది 'పడెయ్యనా' అని అడగలేదు.

పెద్దన్న సారధివరకూ వెళ్ళిఉంటుందీ వార్త. అందుకే చిన్న వదిన వకుళ విచ్చేసింది.

'ఏమమ్మా కాబోయే వరునిగురించి కలలు కంటున్నావా?' మరొక సున్నితమైన నవ్వు విసిరింది వకుళ.

తలవంచుకుంది అమల.

'ఇంతకీ నామాటకి సమాధానం చెప్పవేం'

'ఏమడిగావు వదినా?'

'బాగుందమ్మా! ఇంత మతి లేనిదానివి కాలేజీలో పాఠాలు ఎలా చెప్తావు తల్లీ!'

'ఊరుకో వదినా! ఏమడిగావో చెప్పరాదూ' అమల ముక్తసరి ధోరణితో వకుళ తనరీతి మార్చుకోక తప్పలేదు.

'చూడు అమలా! చదువు ఉద్యోగం చెయ్యటానికేగాదు. విజ్ఞానంకోసం చదువుకుంటాం. వీలుంటే కావాలంటే ఉద్యోగం చెయ్యవచ్చు కాదనను. కాని నువ్వు...'

'అవునొదినా! నాకు వీలూ ఉంది కావాలనీ ఉంది'

'కాదనను కాని నువ్వు ఇద్దరన్నదమ్ములకు ముద్దుల చెల్లెలివి. పైగా లక్షాధికారుల బిడ్డవు. అన్నిటికన్నా ముఖ్యం తల్లీ దండ్రి లేనిదానవు. చిన్నదానవు కావు. ఆలోచించ లేనిదానవు కూడా కావు. మన ఇంటి పరిస్థితుల్ని గురించి ఆలోచించి గదా ఏ పనైనా చెయ్యాలి.'

అమల కళ్ళనీరు తిరిగింది 'పంజరంలో చిలకకి కావలసినన్ని పళ్ళు పాలూ, కావలసింది మాత్రం దొరకదు. ఆమాట పైకి అంటే ఇంట్లో ప్రతి ఒక్కరూ నొచ్చుకుంటారు తానెలాగూ బాధ పడుతూనే ఉంది, ఇక వాళ్ళను గూడా బాధ పెట్టటమెందుకు, సర్దుకుపోయింది అమల.

అమల మౌనంతో వకుళ మళ్లీ ప్రారంభించింది. 'పువ్వుల్లో పెట్టి పెంచమని నిన్ను మీ అమ్మ మా కప్పగించారు నీకేం లోటని. చెల్లెలిచేత ఉద్యోగం చేయిస్తున్నారు. ఆ ఒక్కపిల్లకు పెట్టేమాత్రం లేదా వీళ్ళకి అంటారు నలుగురూ అంతేగదు చూడు. డబ్బుకు ఏ కొరత నీకు లేదు. ఇప్పుడు నువ్వు ఉద్యోగంలో చేరితే నీ సంపాదనవల్ల అదనంగా వచ్చే సుఖం ఉండదు. ఇదేపని అవసరమున్న మరెవ్వరికైనా దొరుకుతే వాళ్ళ కొంత బాగుపడటానికి వీలుంటుంది.' వకుళ తన మాటలు ఆడబడుచుమీద ఎంతవరకూ పనిచేస్తున్నాయో అని గమనించింది.

అమల ముఖం రెండుచేతులతో కప్పుకొని ఉంది. వకుళ తెల్లబోయింది. 'అదేమిటమ్మా' అంటూ బలవంతంగా ఆమె చేతులు విప్పింది. అమల ముఖం కన్నీటి ధారలతో తడిసిపోయి ఉంది. వకుళకు మతిపోయినట్లయింది. ఆమెకు తన వాక్చాతుర్యంపై అమితమైన నమ్మకం ఉంది. ఈనాడు అమల కన్నీటిధారలు ఆ నమ్మకాన్ని కరిగించివేస్తున్నాయి.

'అమలా! ఊరుకో! నా తల్లిగదూ! అమ్మా నాన్నా గుర్తుకు వచ్చారా' చంటిపిల్లనులా అమల నామె బుజ్జగిస్తూ ఉండిపోయింది.

'బాగుందమ్మా! చిన్నావిడా నాలుగున్నరకు వాళ్ళు వస్తారని చెప్పేనుగదా! నువ్వేం చేస్తున్నట్టు. ఈ ఇంట్లో రోజుకొక్కరికి చొప్పున మతిపోతూన్నట్టుంది. నువ్వేమో అమలను సింగారిస్తున్నావనుకున్నాను.' గడపమీద చేతులానించి సీమంతిని అనేటప్పటికి వకుళ ఉలిక్కిపడింది.

అవును. నాలుగున్నరకు పెళ్ళివారొస్తున్నారని ఆమెకు తెలుసు. అయితే యేం. అమలచేత ఉద్యోగం చెయ్యనివిపించి మురిపించి మురిపించి యీ సంగతి చెప్దామని చిన్న కోడలు పెద్దప్లాను వేసుకొని వచ్చింది

ఇన్నాళ్ళకీ ఇంట్లో ఆమె అంచనా తప్పింది.

అమల నామె ఒప్పించలేక పోయింది సరికదా! అసలా పిల్ల మనస్సేమిటో గూడా అర్థం కాలేదు. దాంతో వకుళ ఒకరిని వోదార్చే స్థితి లేకపోగా వోదార్పు ఆమెకే అవసర మైంది.

సీమంతిని వంటావిడతో నానా తంటాలు పడి అన్నీ అమర్చి వేసింది. తోటి కోడలు అమల నెలా అలంకరించిందో చూద్దామని మేడమీదకి వచ్చింది.

ముఖం మోకాళ్ళమధ్య దాచుకుని వింతగా కుర్చీలో కూర్చొని ఉంది అమల. ఆమె భుజంమీద తల ఆనించి దీనంగా కూర్చుంది వకుళ.

'శుభమా అంటూ పెళ్ళివారొస్తూ ఉంటే ఏమిటీ విషాదయోగం వకుళా' పెద్దకోడలుగా ఆమె తన అధికారాన్ని సద్వినియోగం చేసింది.

'లేదక్కా! ఒక్క నిముషం నేను అమిలా క్రిందకి వచ్చేస్తాంగా మీరు పదండి' గాబరాగా అనేసింది వకుళ.

'సరే త్వరగా తెమలండి! మీ బావగారి సంగతి నీకు తెలుసుగా' వాళ్ళు వచ్చేటప్పటికి మీరు తెమలకపోతే నాకూ సహస్రనామం' సీమంతిని మిగిలినపని చూసుకోటానికి వెళ్ళిపోయింది.

అమల ప్రశ్నార్థకంగా వదినగారిని చూసింది. వకుళ అపరాధిని తలవంచుకుంది 'అక్కయ్య ఇందాకే చెప్పారు. పాపిష్ఠిదాన్ని సంతోషవార్త చెప్పాల్సింది పోయి అనవసరంగా నిన్ను ఏడిపించాను. లేమ్మా త్వరగా తెములు.'

గాఢంగా నిట్టూర్చింది అమల. కాస్త సద్దుకుని 'నువ్వు పద వదినా. నేను క్షణంలో వచ్చేస్తాను. ఆఁ ఇంతకీ ఏ చీర కట్టుకోమంటావు చెప్పు' అంది.

అమల ముఖంలో వికాసం చూసి కాస్త తృప్తిపడింది వకుళ 'లేతరంగు దేదైనా కట్టుకో. మళ్లీ నేను పైకి రానక్కర్లేదుగా. త్వరగా వచ్చేయి' అంటూ అక్కగారికి సహాయం చేయటానికి క్రిందకు

పండిత డి. గోపాలాచార్యులవారి
బాలప్రాశ
బిడ్డలకు
రుచికరమైన టానిక్కు
1898నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
100, జి.ఎన్. రోడ్, మదరాసు 17

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్లు

వీనస్
(గ్యారంటీతో)
నెలకు రు. 5/-వంతున చెల్లించి, 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ పొందండి. ప్రతి గ్రామమునకు పట్టణమునకు పంపగలము. వివరములకు:
VENUS AGENCIES (7)
Roop Nagar, Delhi-7.

3 నెలలవరకు ఉచిత బహుమతి

కాశ్మీర్ & బెంగుళూర్ ఆర్ట్ సిల్కు చీరెలు సరికొత్త ఆకర్షణీయమైన నమూనాలలోను, రంగులలోను వచ్చినవి. పెద్ద సైజులలో మాత్రమే లభించును. 1 టోక్రి - చీర రు. 13-50; 2కి రు. 26; 3కి రు. 37-50; 4కి రు. 47. రెండు లేక అంతకుపైగా చీరలకు ఆర్డరు పంపిన వారికి బ్లౌజు గుడ్డ ఉచితం. మీ ఆర్డరును పోస్టు పార్శిల్ ద్వారా పంపెదము.
ATLAS LIT CO., (APM-99),
P. B. 1329, Delhi-6.

కావలెను

నెలకు రు. 650 జీతము లేక చక్కని కమిషన్ పద్ధతిమీద జపాన్ ఆర్టు చీరెలు, టెరిలిన్ సూటింగులు, రెడిమేడ్ ఉడుపులు, నైలాన్ సాక్సు, టైస్ వగైరాలకు ఆర్డరు పొందుటకు సేల్సుమెన్ కావలెను. కాంపి ల్యాకు వెంటనే వ్రాయ గోరడమైనది.
ARVIND AGENCIES (5)
Post Box 1408, Delhi-6.

# అందని పండ్లు

వెళ్ళిపోయింది.

అమల లక్షాధికారుల బిడ్డ. అద్దం ముందు కూర్చొంది. తనముఖం అద్దంలో చూచుకొని తను అందంగా ఉన్నానను కుంటాడు, ప్రతి మనిషి అంటారు కొందరు. అమలకి కలలోగూడా తన అందాన్ని గూర్చిన ఆలోచన రాదు. అన్నయ్య లిద్దరూ తన పోలికే. వాళ్ళు మగవాళ్ళు. తెలికగానే అయిపోయాయి వివాహాలు. మగ పిల్లల తర్వాత చాలా కాలానికి పుట్టింది అమల. ఒక్కమాదిరి నలుపు. అమల అనాకారి అని కచ్చితంగా చెప్పటానికి వీల్లేని మాట నిజమే. కాని అందమైనది అనటం మాత్రం సమంజసం కాదు. నలుపు మాట అటుంచి ఆకర్షణగాని, కళగాని ఆ ముఖంలో లేవు. తను ముక్కుతీరు తీర్చి నట్లూ ఉండదు. డబ్బుతో అన్నీ కొనలేము. డబ్బుతో మనం కొనగల వస్తువు నిజానికి డబ్బు విలువలో సగమే ఖరీదుంటుంది.

అమల త్వర త్వరగా ముస్తాబు ముగించుకొని క్రిందికి వెళ్ళింది. హాలు బ్రహ్మాండంగా అలంకరించారు 'ఇది పద హారోసారై ఉంటుంది' అనుకుంది అమల.

సీమంతిని ఆడబడుచు వైపు చూసి సంతృప్తిగా నవ్వింది. అమలకి చాలా చిన్న తనంలోనే ఆమె కాపరానికి వచ్చింది. అమల అంటే తన బిడ్డలలో ఒక్కతె ఆమెకు.

ఆమె కళ్ళకు అమల రంభలా కనబడిందంటే ఆ దోషం సీమంతిని దెలా అవుతుంది! తప్పు ఎన్నవలసి వస్తే ఆడ బిడ్డని కన్నకూతురుగా చూచుకో గల్గిన ఆమె హృదయౌన్నత్యానిదా తప్పు.

'గులాబీచీరె కట్టుకుంది చూడువకుళా' ఆ గులాబీమాల అమల తలలో పెట్టు. అందంగా తురుమాలి సుమా'

వకుళ నవ్వుకుంటూ పెద్ద గులాబీ చెండు అమలతలలో చక్కగా సరి పెట్టింది.

'ఇంతకీ వచ్చేదెవరో' వేలిమీద వేలితో గీతలుగీస్తూ తలవంచుకొని తనలో తనను కున్నట్లుగా అంది అమల.

వదిన లిద్దరూ ముసి ముసి నవ్వులు నవ్వుకున్నారు.

'అదేమిటా నమ్మా! మీ పెద్దన్నయ్య వాకేమన్నా చెప్పరా ఏమన్నానా! అయో హడావిడి నీకు తెలియంది గనుకనా! మధ్యాహ్నం ఫోను చేశారు నాలుగూ అయిదు మధ్య వాళ్ళని తీసుకొస్తానని.'

అమల కుర్చీలో కూర్చుని నిముషాలు లెక్కపెట్టు కుంటోంది. నాలుగుదాటింది. ఉదయమే ఈ సంగతి తెలిస్తే అన్నల ఆరుగురు సంతానం బడికి ఎగనామం పెట్టి ఉండేవాళ్ళు ఇప్పుడా సందడి ఏం లేదు.

సారథి పెళ్ళివారిని వెంటబెట్టుకొని వచ్చాడు. వాళ్ళెక్కువమంది రాలేదు. ఎవరో ఒక మధ్యవర్తి, ఇద్దరు పెళ్ళిపెద్దలు. చూపులు మామూలుగానే ముగిసి పోయినాయి. పెళ్ళికొడుకూ తల్లీ దండ్రీ ముఖాలు చూసుకున్నారు.

'మాకు పిల్ల నచ్చింది! ఇక మీ అభిప్రాయం చెప్పండి' అతనితండ్రి స్పష్టంగా చెప్పేశాడు.

'సరే లెండి! చాలా సంతోషం'

'మరి మీ అభిప్రాయం' వాళ్ళు తిరిగి ప్రశ్నించారు

'పిల్ల మరీ పసిదికాదుగా! దాని అభిప్రాయం కనుక్కోవాలా? మేం కబురు పంపుతాం లెండి. మనదేముంది మధ్య వాళ్ళిద్దరికీ నచ్చటంకదా కావాలి' సారథి మృదువుగా చెప్పాడు.

సగౌరవంగా వచ్చిన పెద్దమనుష్యుల్ని వాకిటిదాకా సాగనంపి వెనక్కి తిరిగాడు.

మేడమీద కిటికీలోంచి అమల వారి వంకే చూస్తోంది. బహుశ పెళ్ళికొడుకు మేడమీదనుంచి తననుచూచే మధుర వీక్షణాలను ఊహించి ఉండడు.

వాన తగ్గింది. గాలి చల్లగా అతి చల్లగా వీస్తోంది. విరగబూసిన మాధవీలత తన గొప్పతనాన్ని లోకానికి చాటుతోంది. ఆకాశంలో స్పష్టస్పష్టంగా ఇంద్రధనుస్సు కనబడుతోంది. ఈ చల్లని సమయంలో మేఘాలను చూచి పరవశించి వనమయూరాలు మత్తెక్కి నాట్యం చేస్తూ ఉంటాయి.

'అత నెవరో! ఏం చదివేడో ఏం చేస్తున్నాడో' తనకు కాబోయే భర్తను గురించి తెలుసు కోవాలనే ఉబలాటం కన్యా సహజమైందే కదా! సారథి వారిని సాగనంపి లోపలికివచ్చి చాలా సేపైంది. ఇప్పటికీ

సమాచారమంతా సీమంతిని సేకరించే ఉంటుంది.

అడుగులో అడుగు వేసుకుంటూ మెల్లగా మెట్లు దిగుతుంది అమల.

'మరైతే ఈ పెళ్ళిచూపు లెందు కొప్పుకున్నావన్నయ్యా?'

'అరె చిన్నన్నయ్య ఎప్పుడు వచ్చాడు.' శ్రీహరి కంఠం విని ఆశ్చర్యపోయింది అమల.

'నాకు వివరాలు మొదట తెలియవురా! మంచి సంబంధం ఉందన్నాడు అతను. కాబోలనుకున్నాను. తీరా చూస్తే ఇది!'

'వాళ్ళు మంచి వాళ్ళే. ఉన్నది ఉన్నట్లు కుండ బద్దలగొట్టారు. మాకది ఉందీ ఇదీ ఉందీ అని అబద్ధాలు ఎందరు చెప్పటం లేదు' వాళ్ళ మంచితనాన్ని సమర్థించింది వకుళ.

'వాళ్ళ మంచితన మనం కాదనలేదుగా! ఎంత మంచైతే మాత్రం చూస్తూ చూస్తూ అలాటిచోట పిల్లనెలా పడవేస్తాం. మన మంత గతిలేని వాళ్ళమా ఏమన్నానా' సీమంతిని వకుళ ఎక్కడ ఒప్పుకోమంటుందో అని సందివ్వకుండా అనేసింది.

'బాగానే ఉంది' శ్రీహరి బరువుగా నిట్టూర్చాడు.

'ఇప్పుడేమయిందిరా. అమలకి పెళ్ళి చేయలేకపోతామా! రాజాలాంటి సంబంధం తెస్తాం' సారథి మాటలకు మృదువుగనే సమాధానం చెప్పింది వకుళ.

'చూడండి బావగారూ! పిల్లవాడు లక్షణంగా ఉన్నాడు. ఆడపిల్లనిచ్చేచోట గుణం ముందు చూడాలంటారు. వాళ్ళను చూస్తే చాలా మంచి...'

వకుళ మాట పూర్తి కానీయలేదు సీమంతిని.

'చాలమ్మా! చిన్న కోడలా! మంచి మంచి అంటావు. మంచి కడుపు నింపుతుందా. అవ్వ! చూస్తూ చూస్తూ పిల్లని వాళ్ళకెలా ఇస్తాం. లోకులేమనుకుంటారు. తల్లిదండ్రి లేరు అందుకని అన్నలూ వదినలూ కలిసి పిల్లను ఏదో విధంగా వదిలించుకున్నారు అనరూ. మంచంటావేమిటే' అంతస్థు చూడవద్దూ! ఆమె అంతటితో ఆపలేదు. 'ఏమో నాకీసంబంధం బొత్తిగా ఇష్టంలేదు. ఇహ మీ ఇష్టం' అనేసి అక్కడనించి వెళ్ళిపోయింది.

వకుళ కొంచెం గొంతు తగ్గించింది. వకుళ అమలను గమనిస్తూనే ఉంది. ఏమైనా ఆ యింటికి కొత్తకోడలు కాదుగా ఆడపిల్లకి అందం కూడా ముఖ్యమే ఈ రోజుల్లో.

'చూడండి బావగారూ! మన అంతస్తుకి తగిన సంబంధాలెన్నో చూశాంకదా! అందం, ఐశ్వర్యం, చదువు, హోదా అన్నీ ఉన్నవాడికి మన పిల్ల నచ్చదన్నా. అలా అని అమల బాగోదని నేననటం లేదండోయ్. ఎలాగైనా పిల్ల చాయ తక్కువ కదా! ఆ రంగుమూలాన పిల్ల తేటుగా కనబడ్డం లేదు. వాళ్ళకి నచ్చితే మనకి నచ్చకా




వచ్చితే వాళ్ళకి నచ్చేకా విన్నార్లో లా!'

చిన్న వదిన ఆ క్షణంలో అమలకు దేవకలా అనిపించింది. చిన్న వదిన మాటకారే కాదు ఆలోచనాపరురాలు కూడా.

## అందని పండ్లు

'నువ్వింక ఊరుకో! కష్టపడి తిరిగేది వివాహం చేసేది మేము తెచ్చే జీతం తప్ప ఆధారం లేదాయె. ఎంత లెక్చరర్ అయితే మాత్రం తల్లీ దండ్రీ, తమ్ముడూ చెల్లెలూ ఇంతమంది బాధ్యత అతనిమీదే ఉంది! ఇక అమ్మాయేం సుఖపడుతుంది? నీపద్ధతి చూస్తే అది ఇంట్లో ఉండటం నీ కిష్టంలేదులాగుందే' శ్రీహరి కటువైన మాటలు వకుళ వాక్ప్రవాహాన్ని ఆపటమే గాక, అమల ఆశాదునివి పీల్చివేశాయి కూడా.

గిరుక్కున వెనక్కి తిరిగి మేడమీదకు పరుగెత్తింది అమల. గుండె పగిలేలా వెక్కి వెక్కి ఏడుస్తూ ఉన్నా ఎక్కువైపోతున్న దుఃఖభారాన్ని తీర్చుకోలేకపోయింది.

'అమలా! చీకట్లో పడుకున్నావేమిటమ్మా! అన్నం తిందువుగాని రా!' సీమంతిని లైట్లు వేసింది.

అమల ముఖం చూసి ఆమె నిర్ఘాంతపోయింది. కళ్ళు ఎర్రగా జ్యోతుల్లా వెలుగుతున్నాయి. ముఖం వాచి ఉంది. ఇంకా వెక్కిళ్ళు వస్తూనే ఉన్నాయి.

'అమలా! ఏమయింది, ఏముందమ్మా' చాలు ఆదుర్దాగా సీమంతిని అమలను తన అక్కున చేర్చుకుంది.

అమల అపుకుంటున్న దుఃఖం కట్టలు తెంచుకుంది. దానితో సీమంతిని మరింత గాబరా పడిపోయింది ఎప్పుడూ నవ్వుతూ తిరిగే పిల్లకి యేమైంది.

'మాయదారి సంబంధం! ఏం దిష్టి పెట్టారో! ఈ ఏడుపేమిటీ' సీమంతిని మిరపకాయలకోసం లేవబోయింది.

'వదినా! నీరసంగా నిస్సహాయంగా పిలిచింది అమల. ఆమెకు కన్నీళ్ళు ఆగటం లేదు. నాకేం దిష్టి లేదు.'

'మరేమిటి ఎందుకేడుస్తున్నావు! చెప్పు. ఇంత ఏడుపేమిటి నీకేం కష్టమొచ్చింది' సీమంతిని ఆత్రుత అణగలేదు.

అమల కన్నీళ్ళు తుడుచుకొని మంచం మీద కూర్చుంది. ఒక్క క్షణం ఊరుకొంది. 'వదినా నేనొక్కటి చెప్తాను. నెమ్మదిగా విను' ప్రార్థనాపూర్వకమైన ఈ సంభాషణ దేనికి ఉపోద్ఘాతమో తెలుసుకునే నేర్పు సీమంతినికి లేదు. కాని వినగల ఓర్పు మాత్రం ఉంది.

'మా పెద్దన్నయ్య ఎట్లా ఉంటాడు చెప్పు?'

— ఈ ప్రశ్నకి తెల్లబోయిందామె. 'బాగుం

# 'ప్రేక్షకుల మెప్పుని పొందే పాత్రలనే ఒప్పుకుంటాను...'

'భక్తశబరి' శోభన్‌బాబు నటించిన తొలి చిత్రం. కుర్రవాడు అందంగా వున్నాడు. బాగానే చేసాడు అని అనిపించుకున్నాడు. ఆ తర్వాత 'వీరాభిమన్యు' చిత్రంలో కథానాయకుని పాత్ర లభించింది. అభిమన్యుని భూమికలో 'తనకు



'అన్నింటినీ అంగీకరించడం ఇష్టంలేదు....'

తనే సాటి' అనిపించుకునే విధంగా దర్శకుడు శ్రీ వి. మధుసూదనరావు శోభన్‌చే నటింపచేసారు. ఆ పైన 'పుణ్యవతి' 'ఆడపడుచు' చిత్రాలలో క్లిష్టమయిన పాత్రలను చేపట్టి ఏ పాత్రనయినా చక్కగా పోషించగల సమర్థుడు' అని ప్రేక్షక ప్రాతికేయులచే ప్రశంసింపబడ్డాడు.

ఇప్పుడు 'మనుషులు మారాలి' చిత్రం వచ్చింది. కార్మిక నాయకుడి పాత్రలో జీవించి తన నటనచే ప్రేక్షకులను మెప్పించాడు. తన నట జీవితానికి మెరుగులు దిద్దిన వ్యక్తి వి. మధుసూదనరావుగారేనని శోభన్ వ్యక్తపర్చారు. తనకు అవకాశాలు విరివిగా వస్తున్నాయని, కానీ అన్నింటినీ అంగీకరించడం తనకు యిష్టం లేదని వివరిస్తూ, కథ మంచిదై అందులో తను ధరించే వేషం ప్రేక్షకుల మెప్పును పొందగలిగేదిగా వుంటేనే తను ఒప్పుకుంటున్నానని వెల్లడించారు.

నేను యింతవరకు ధరించిన పాత్రలన్నీ నాకు నచ్చినవే. నేను బాగా నటించానా, లేదా అని నిర్ణయించాల్సింది ప్రేక్షకులే. ఎప్పటికయినా మంచికాలం కలిసివస్తుందనే నమ్మకం నాకుంది. నా కృషికి తగ్గ ఫలితం లభిస్తుందనే విశ్వాసం నాకుంది. ఇంతవరకు నేను పరిశ్రమలో అందర్నీ గౌరవంగా చూస్తున్నాను. వాళ్ళు కూడా నన్ను అదే రీతిగా ఆదరిస్తున్నారు. ప్రేక్షకులు కూడా నా పైన విపరీతమయిన అభిమానాన్ని ప్రదర్శిస్తున్నారు. ఆ అభిమానం తగ్గకుండా వుండడానికి నేను శాయశక్తులా ప్రయత్నిస్తాను' అన్నారు శోభన్‌బాబు

— శ్రీనివాస్

'వదిన్నా! నీకేదో సోకింది. లేకపోతే ఇవేం ప్రశ్నలు.'

'కాదొదినా నా ప్రశ్నకి సమాధానం చెప్పు.'

'ఏదో ఉంటారు. అయినా మగ వాళ్ళలా ఉంటేనేం. నాకు నచ్చారు అంతే.'

'అవును నేనూ అన్నయ్య పోలికేగా ఏదో ఉంటాను నేను కూడా. నీకు నేను నచ్చ వచ్చు కాని ఊరివారందరికీ నచ్చుతానా! కాకి పిల్ల కాకికి ముద్దు. నువ్వు నన్ను తల్లివై పెంచావు.'

'ఏమిటమ్మా ఈ ధోరణి' సీమంతినికి ఉన్న మతి కాస్తా పోయేటట్లైంది.

'ఎన్నో సంబంధాలు వచ్చాయి' మన కన్నివిధాల నచ్చిన సంబంధాలు కొన్ని లేక పోలేదు. వాళ్ళకి నేను నచ్చలేదు. ఏదో ఒక లోపం ఉన్న సంబంధం మీకు నచ్చదు. వదినా! పెళ్ళికాని ఆడపిల్ల ఇలా బరి తెగించి మాట్లాడుతోందని అనవద్దు. నువ్వు నా తల్లివని చెపుతున్నాను. ఏ పిల్లైనా తన మనసులో మాట అమ్మకి గాక మరెవ్వరికి చెపుతుంది' అమల కంఠం బొంగురుపోయింది. సీమంతిని కళ్ళు చెమ ర్చాయి. ఆమె ఆడబిడ్డ బుజాలు పట్టు కొని తనకు దగ్గరగా తీసుకుంది.

'చెప్పు తల్లీ! నీకేం జంకు వద్దు.'

'ఆడది సుఖపడ గానికి భర్త గుణ వంతుడు కావటం ముఖ్యం కదా వదినా. మన కింత డబ్బుందీ కాని మా అన్నయ్య మంచివాడు కాకపోతే నీకు సుఖముండేనా. మీరు వేలికి వేలు కట్నం ఇవ్వగలరు. అందుకే మనకంటే లక్షాధికార్లకు నేను కోడల్ని కావాలని కోరుతున్నారు — నా సుఖం మీరు కోరుతున్నారు. కాదనను గాని నేను అందగత్తెను కాను మీరు అందలం ఎక్కించా లనుకున్నా నాకా అదృష్టం లేదు. వాళ్ళు తమ కుటుంబ పరిస్థితులు విడమరచి చెప్పారు. అతను యోగ్యుడని మీరే ఒప్పుకుంటున్నారు.

అమల మాటల అర్థం కొంచెం కొంచెం సీమంతినికి తెలుస్తోంది. తన ఆడబడుచు. తన చేతిలో పెరిగినపిల్ల ఇట్లా మాట్లా డటం ఆమెను ఆశ్చర్యంలో ముంచింది.

ఎంత సేపటికీ భార్య రాలేదని మేడ మీదికి వచ్చిన సారథి గుమ్మానికి ఆనుకుని అట్లాగే నిలుచుండి పోయాడు. ఒక్కగా నొక్క చెల్లెల్ని స్వర్గంలాంటి ఇంట్లో పడవెయ్యా లనుకున్నాడు. ఆస్తి అంతస్తు ఇవే అతని ఆలోచనలోని స్వర్గం. కాని చెల్లెలి ఆలోచన వేరుగా ఉంది. ఇన్నాళ్ళూ తమ అంచనా తప్పుగా ఉందన్నమాట. చిన్నదైనా ఆమెలో ఉన్న ఆత్మ విమర్శ తనకు లేకపోయింది. 'నాకు అందం ముఖ్యంగాదు గుణవంతురాలై నాతోపాటు ఉద్యోగం చేసి కుటుంబాన్ని ఆదుకునే పిల్లకావాలి. నాకు కట్నం కూడా వద్దు' అన్నాడు పెళ్ళికొడుకు. అట్లాంటి వాడిని కాదనటం తప్పే మరి.

'అయితే ఈ సంబంధం ఖాయం చెయ్య మంటావా అమ్మా' మెల్లగా అడిగాడు సారథి.

అన్నను చూచి సిగ్గుతో తలవంచు కుంది అమల. 'అందని పళ్ళకోసం ఆశ పడితే లాభం ఏముందన్నయ్యా' అంది మెల్లగా. ●

